

## మిత్రునికి కుటుంబానికి పదవ తరగతి మిత్రుల చేయూత

ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి /మెంగని రాజు/ ఫిబ్రవరి,05 : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన 1997 -98 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి మిత్రులు తమ తోటి మిత్రుడు తలారి బాబు గత 15 రోజుల క్రితం మరణించడం జరిగింది. అతనికి భార్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు.వారిని పరామర్శించి ఆ నిరుపేద కుటుంబ పరిస్థితిని చూసి మృతుడు బాబు కుటుంబానికి అతని మిత్రులు అందరు కలిసి 17 వేల రూపాయల నగదు బియ్యం అలాగే నిత్యవసర వస్తువులు అందజేశారు గతంలో కూడా తమ తోటి మిత్రుడు కోదాటి దేవరాజు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అండగా నిలిచారు. తమ మిత్రులలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తమ వంతు సహాయంగా అండగా ఉంటామని బాబు మిత్రులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గీస ఎల్లం, పెద్దిగారి దేవరాజు, కంచం నర్సింలు,లచ్చిగారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## రవాణారంగ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలి

**- ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానికి ఏఐటీయూసీ కార్యాలయం 'శేషగిరి భవన్'లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ ఆటో, ప్రైవేటు వాహనాలను నడుపుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న రవాణారంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తరహాలో రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులు ఉద్యమిస్తున్నా కేంద్రప్రభుత్వం పెడచెవినపెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమబోర్డుపై తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికులు నష్టపోతున్నారని ఈ నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రతి కార్మికుడికి రూ.12వేలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఈ చలాన్లు, పన్నుల నుంచి మినహాయించాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తులు సత్యనారాయణ, మర్రి కృష్ణ, భాస్కర్ జనార్ధన్, ఆరెల్లి కృష్ణ, నరసింహ గణేష్, చింటూ, కోటి, రామరాజు, రాజు, రాంబాబు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## సహస్త్ర పాఠశాల భవనం బిల్డింగ్ పై నుండి కిందికి దూకి పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**ప్రిన్సిపాల్ తిట్టాడని మనస్థాపన చెందిన విద్యార్థి నీరజ్**



షాద్ నగర్ /వాయిస్ టుడే : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ సహాస్త్ర స్కూల్ భవనం పై నుండి అదే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నీరజ్ అనే విద్యార్థి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నీరజ్ మల్లికార్జున కాలనీకి చెందిన మరో విద్యార్థి బాల్కనీలో సాయంత్రం సమయంలో ఏదో మాట్లాడుతుండగా ప్రిన్సిపల్ ఇరువురిని తన గదిలోకి పిలిచి తీవ్రంగా మందలించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీంతో మనస్థాపానికి గురైన నీరజ్ టాయిలెట్ కోసం వెళు _న్నట్లు చెప్పి అక్కడే భవనం పైకి ఎక్కి మొదటి అంతస్తు నుండి దూకాడు. భవనం పై నుండి కింద పడిన అపస్మారక స్థితికి చేరుకున్నాడు అయితే విద్యార్థిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా నీరజ్ అప్పటికే చనిపోయాడు. ప్రస్తుతం సహాస్త్ర పాఠశాల వద్దకు కుటుంబ సభ్యులు, తదితరులు చేరుకొని ఘటనపై ఆరా తీస్తున్నారు ప్రిన్సిపల్ నిర్వాకం వల్లే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడనీ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## విద్యార్థి మృతి పై తీవ్ర విచారం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



వాయిస్ టుడే /షాద్ నగర్ : షాద్ నగర్ పట్టణానికి చెందిన నీరజ్ అనే పదవ తరగతి విద్యార్థి పాఠశాల భవనం పైనుంచి దూకి మృతి చెందడం చాలా బాధాకరమని, దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. చదువు పేరుతో చిన్నారి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, విద్యార్థులకు నచ్చిన వాతావరణం లో విద్యా బోధన చేయడం శ్రేయస్కరమని అభిప్రాయపడ్డారు. నీరజ్ అనే విద్యార్థి మృతి వారి కుటుంబానికి తీరనిలోటని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలపడంతో పాటు విద్యార్థి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/మెంగని రాజు/ ఫిబ్రవరి ,05: రాజన్న సిరిసిల్ల జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 10 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు.

జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఫిబ్రవరి 10 రోజున ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ ఈ రోజున మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17 నాడు మాప్ ఆప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధి కారులుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫ్ఫెక్టులు ఏమి ఉండవువని ప్రజల్లో,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలందరికి సగము మాత్రను పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో త్రాగు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించినారు. ఈ సమావేశం లో డి.డబ్ల్యూ.ఓ, లక్ష్మి రాజం, డిపిఆర్ఓ, వి.శ్రీధర్, ,మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్ ,జిల్లా విద్యా శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వైద్యులు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి.**

**పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి5 : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీ స్త్రీల వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపర్డెంట్ సరళ సిబ్బంది పాల్గొన్నారు.



## హాస్టల్స్‌లోని స్టోర్ రూమ్, కిచెన్ గది క్లీన్‌గా ఉండాలి

**మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 05: మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయంలోని స్టోర్ రూమ్, కిచెన్ గది నిత్యం క్లీన్ గా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి వద్ద ఉన్న మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, వసతి గదులు, స్టోర్ రూం, కిచెన్ పరిశీలించారు. ఆహార పదార్థాలు నిల్వ చేసే, అలాగే సిద్ధం చేసే గదులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం 7 వ, 8వ తరగతి సిలబస్ ఎంతమేరకు పూర్తి అయింది ఆరా తీశారు. అన్ని తరగతుల సిలబస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. అన్ని తరగతుల విద్యార్థులతో నిత్యం ఆయా పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని పేర్కొన్నారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల సంబరాలు



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 05: బీసీ గణాంకాల ప్రకారంగా బిసిలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించడం పట్ల ఏఎంసి చైర్మన్ సాబేర బేగం గౌస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి బిసి నాయకుల హార్షం వ్యక్తం చేశారు. బీసీలకు సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్స్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ బిసి నేతలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం పట్ల ఆమే హర్షం వ్యక్తం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీజీ ప్రకటించిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఓసి మైనార్టీల జనాభా ఎంతమంది ఉన్నారని సర్వే చేయించడం జరిగిందని, బీసీలకు ఎక్కువ సీట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఏదైతే వాగ్దానం చేసిందో వాగ్దానం ప్రకారంగా రాష్ట్రంలో 56.33 జనాభా ఉన్నట్లు తేలిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బిసి కుల గణ చేసి రిజర్వేషన్లు ఎత్తివేస్తాడనే ప్రతిపక్షాల అనుమానాలను దమ్మున్న సిఎం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి పటాపంచలు చేశారన్నారు. దమ్ముంటే మీరు కూడా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో అంటే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటి రామారావు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాం కాని బీసి లకు మద్దతు ఇవ్వటం లేదని వాకౌటు చేసి బయటకు వెళ్లపోయారని దీంతో బీసీల పట్ల బిఆర్ఎస్ వైఖరి నిజాయితీ నిబద్ధత తేలిపోయిందన్నారు. ఈ విషయంలో బిజెపి పార్టీ వాళ్లు కూడా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారని బీసీల పట్ల బిజెపి వైఖరి ఏందో తేల్చాలని ఆయన సవాల్ చేశారు. భారత ప్రధాని మోడీకి రాష్ట్ర బిజెపి నాయకులు చెప్పి దేశవ్యాప్తంగా కుల గణన చేసి బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి సాహసోపేతమైన తీసుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని బీసీ జనాభా లెక్కలు తేల్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించినట్టే బీసీ గణంకాలు తీసి బీసీ జనాభా 56 % ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి, బీఆర్ఎస్ వివిధ పార్టీలు కూడా బిసిలకు 42% రిజర్వేషన్ల అనుగుణంగా ప్రకటనలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కంచర్ల రాజు మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆకుల లత, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, రఫిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శ్రీనివాస్ ముదిరాజ్, గంట బుచ్చా గౌడు పుల్లయ్య గారి తిరుపతి గౌడు, బుచ్చి లింగి సంతోష్ గౌడ్, గుర్రపు రాములు, ఇమాన్ బాయ్, గంట వెంకటేష్ గౌడ్, గంట అంజాగౌడ్, పందిర్ల సుధాకర్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, ఉల్లి ఎల్లం యాదవ్, మిరియాల్ కర్ రాజేష్, శివరాత్రి అనిల్ గండికోట రవి, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.